సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం । 11 । జూన్ । 2023



లాటరీల పేరుతో టోపీ

లాటరీల ద్వారా విలువైన వస్తువులు తక్కువ ధరకే లభిస్తాయని మోసగించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బాధిత గిరిజనులు తెలిపారు. 8లో



వంతెన, రోడ్డుకు ప్రతిపాదనలు

రాజవొమ్మంగి మండలంలోని శివారు గ్రామాల్లో వంతెన, రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని టీడబ్ల్యూ ఈఈ డేవిడ్‌రాజు చెప్పారు. 8లో



విశాఖ విలవిల

విశాఖ విలవిల్లాడింది. అగ్నిగుండాన్ని తలపించే ఉష్ణతాపంతో అల్లాడిపోయింది. నగర ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. 8లో

న్యూస్‌రీల్

రేషన్ దుకాణాల్లో రాగి జావ ప్యాకెట్లు సిద్ధం

గంగవరం : రేషన్ దుకాణాల్లో రాగి జావ ప్యాకెట్లు సిద్ధంగా ఉన్నాయని ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని రేషన్‌షాపులు ఆదివారం కూడా తెరిచే ఉంటాయని సూచించారు. సోమవారం పాఠశాలల పున:ప్రారంభం సందర్భంగా వారికి అవసరమైన మధ్యాహ్న భోజనం పథకం, రాగిజావ తప్పనిసరిగా అందించేందుకు సిద్ధం కావాలని సూచించారు. రాగి జావ తప్పనిసరి నాడు పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం, రాగిజావ అందించాలన్నారు. సంబంధిత రేషన్ షాపుల్లో రాగి జావ ప్యాకెట్లు సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు.

అప్పన్నను దర్శించుకున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై



కప్పస్తంభానికి మొక్కుకుంటున్న తమిళిసై

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శనివారం రాత్రి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. ఆమె పేరిట అర్చకులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదాదేవి సన్నిధిలో హారతి అందజేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రసాదాన్ని, శేషవస్త్రాన్ని అధికారులు అందజేశారు.

సింహాచలం ఇన్‌చార్జి ఈవోగా భ్రమరాంబ

సింహాచలం: వరాహ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానానికి 15 రోజులపాటు ఈవోగా దర్బముళ్ల భ్రమరాంబకు బాధ్యతలు(పూర్తి అదనపు బాధ్యతలు) అప్పగిస్తూ రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ద్వారకా తిరుమల దేవస్థానం ఈవోగా ఉంటూ సింహాచలం దేవస్థానానికి ఇన్‌చార్జి ఈవోగా విధులు నిర్వహిస్తున్న వి.త్రినాథరావు ఈ నెల 11 నుంచి 25వ తేదీ వరకు సెలవు పెట్టారు. దీంతో ఆయన స్థానంలో విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ఈవో భ్రమరాంబకు బాధ్యతలు అప్పగించారు. కాగా సింహాచలం దేవస్థానానికి పలుమార్లు భ్రమరాంబ ఇన్‌చార్జి ఈవోగా విధులు నిర్వర్తించారు.

వారణాసి స్పెషల్ రైలు పొడిగింపు

తాటిచెట్లపాలెం: విశాఖపట్నం–వారణాసి మధ్య నడుస్తున్న ప్రత్యేక రైలును మరో రెండు వారాల పాటు పొడిగిస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ డీసీఎం త్రిపాఠి తెలిపారు. విశాఖపట్నం–బెనారస్(08588) వీక్లీ స్పెషల్ రైలు (ప్రతీ బుధవారం) ఈనెల 21, 28వ తేదీ వరకు, తిరుగు ప్రయాణంలో బనారస్–విశాఖపట్నం(08587) వీక్లీ స్పెషల్ (ప్రతీ గురువారం) ఈనెల 22,29వ తేదీ వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు.

శబరినదిలో మునిగి పూజారి మృతి



మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకొస్తున్న స్థానిక యువకులు

చింతూరు: స్నానం చేసేందుకు నదిలోకి దిగిన స్థానిక కనకదుర్గ ఆలయ పూజారి కలగా ఉమామహేశ్వర శర్మ(60) ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందారు. శనివారం చింతూరులో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలిలావున్నాయి. శబరిఒడ్డులోని కనకదుర్గ ఆలయ పూజారి శర్మ ఉదయం స్నానం చేసేందుకు పక్కనే ఉన్న శబరినదిలో దిగాడు. ప్రమాదవశాత్తూ లోతులోకి జారిపోవడంతో ఆయన గల్లంతయ్యాడు. దీంతో అతని ఆచూకీ కోసం స్థానిక యువత, జాలర్లు నదిలో గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు మృతదేహాన్ని బయటకు తీశారు.

అక్కచెల్లెమ్మల పొదుపు ఘనత

జిల్లా సమాచారం			
మహిళా సంఘాలు: 22,055			
ఏ గ్రేడ్	: 8,879	సి గ్రేడ్	: 2,612
బి గ్రేడ్	: 9,352	డి గ్రేడ్	: 21



ఆర్థిక లావాదేవీలపై చర్చిస్తున్న డ్వాక్రా సంఘ సభ్యులు

కిరాణా వ్యాపారంలో రాణిస్తూ..



ఈ చిత్రంలోని మహిళ పేరు లావేటి వెంకటరమణ. చింతూరుకు చెందిన ఈమె శివసాయి స్వయం సహాయక సంఘంలో 2003 నుంచి పొదుపు మహిళగా ఉంది. సంఘం ద్వారా ఇప్పటివరకు ఎస్‌బీఐ నుంచి ఆరు సార్లు లింకేజీ రుణం పొందారు. 2013లో తీసుకున్న రుణం ద్వారా కిరాణా షాపు పెట్టుకుని నెలకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు ఆదాయం పొందుతున్నారు. దీంతోపాటు ఈమె స్త్రీనిధి, జగనన్న తోడు, ఆసరా, చేయూత పథకాల ద్వారా లబ్ధిపొందారు.

నెలకు రూ.15 వేలకు పైగా ఆదాయం



ఈ చిత్రంలోని మహిళ పేరు మాటూరి భాగ్యలక్ష్మి. చింతూరులోని ఈబరిఒడ్డుకు చెందిన ఈమె అంబి స్వయం సహాయక సంఘంలో 2004 నుంచి పొదుపు మహిళగా ఉంది. సంఘం ద్వారా ఇప్పటివరకు స్థానిక ఎస్‌బీఐ నుంచి 6 సార్లు లింకేజీ రుణం తీసుకున్నారు. 2011లో తీసుకున్న రుణం ద్వారా హోటల్ పెట్టుకుని నెలకు రూ.15 వేల నుంచి రూ.20 వేల ఆదాయం పొందుతున్నారు. ఈమె స్త్రీనిధి, జగనన్న తోడు, ఆసరా, చేయూత పథకాలతో లబ్ధిపొందారు.

మహిళలు ప్రగతి పథంలో పయనిస్తున్నారు. తమ ఆలోచనలకు ఆచరణ రూపమిచ్చి ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. ప్రభుత్వ సాయంగా అద్భుతాలు సృష్టిస్తున్నారు. సంఘటితంగా పనిచేస్తూ బృంద స్ఫూర్తిని చాటుతున్నారు. కటిక పేదరికాన్ని జయించి కుటుంబానికి ఆర్థిక అండగా నిలుస్తున్నారు.

- ఆలోచనలకు ఆచరణ
- ప్రభుత్వ సాయంతో అద్భుతాలు
- స్వయం సమృద్ధి సాధిస్తూ ఉపాధి కల్పించే దిశగా అడుగులు
- బృంద స్ఫూర్తిని చాటుతున్న డ్వాక్రా సంఘాలు

చింతూరు: జిల్లాలో 2022–23లో జిల్లాలో లక్ష్యానికి మించి మహిళా సంఘాలకు బ్యాంకులు రుణాలు అందించాయి. డీఆర్‌డీఏ–వైఎస్సార్ క్రాంతిపథానికి సంబంధించి జిల్లాలో 22,055 మహిళా సంఘాలు ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7,217 సంఘాలకు రూ.216 కోట్లు బ్యాంకుల ద్వారా లింకేజీ రుణాలు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకున్నాయి. అయితే అంతకు మించి 7,518 సంఘాలకు రూ.246 కోట్లు పంపిణీ చేశాయి. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరిన్ని సంఘాలకు లింకేజీ రుణాలు ఇచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

గరిష్టంగా రూ.20 లక్షలు..

కొత్త సంఘాలు ఏర్పాటు చేసుకుని తీర్మానం చేసుకుంటే రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు బ్యాంకులు రుణం ఇస్తున్నాయి. వీటిని సక్రమంగా చెల్లిస్తే బ్యాంకులు లింకేజీ రుణాలను మరింత పెంచుతున్నాయి. ఈ విధంగా ఒక్కో సంఘం గరిష్టంగా రూ.20 లక్షల వరకు రుణం పొందే అవకాశం కూడా ఉంది. పేదరికాన్ని అధిగమించేందుకు స్వయం సహాయక సంఘాలకు లింకేజీ రుణాలు ఎంతగానో తోడ్పడుతున్నాయి.

గడువులోగా చెల్లిస్తే

రుణాలన గడువులోగా చెల్లించే మహిళా సంఘాలు వైఎస్సార్ సున్నావడ్డీ పథకానికి అర్హత పొందుతాయి. స్వయం సహాయక సంఘాల పనితీరును బట్టి ఏబీసీడీ గ్రేడ్లుగా విభజిస్తున్నారు. క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించడం, అక్రమాలకు తావులేకుండా రికార్డుల నిర్వహణ, రుణాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావడం తదితర అంశాల ఆధారంగా సంఘాలకు గ్రేడింగ్ ఇస్తారు.

జీవనోపాధికి భరోసా



సంఘాల్లోని మహిళల జీవనోపాధికి వందశాతం భరోసా కల్పిస్తున్నాం. సంఘాలకు బ్యాంకుల ద్వారా గరిష్టంగా రూ. 20 లక్షల రుణాలు ఇచ్చే అవకాశముంది. దీంతోపాటు స్త్రీనిధి కింద అన్ని వర్గాల మహిళలకు రుణ సదుపాయం, ఎస్సీ, ఎస్టీలకు ఉన్నతి కింద రుణాలు ఇస్తున్నాం. త్వరలోనే రంపచోడవరం మండలంలోని వెయ్యి సంఘాల సభ్యులంతా కలిసి రూ.30 లక్షలతో మహిళా మార్ట్ ప్రారంభించబోతున్నారు. అడ్డతీగల, చింతూరులో కూడా మహిళా మార్ట్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం.

– శ్రీనివాసరావు, ఏపీడీ, వైఎస్సార్ క్రాంతిపథం, రంపచోడవరం

గిరిజన సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

- అరకు ఎంపీ మాధవి
- గిరిజన భవన్‌కు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మితో కలిసి శంకుస్థాపన



గిరిజన భవన్ శంకుస్థాపనకు పూజలు నిర్వహిస్తున్న ఎంపీ మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



అగ్ని బాధితులకు ఎల్‌పీసీలు, నగదు అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

కొయ్యూరు: గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని అరకు ఎంపీ గొడ్డేటి మాధవి అన్నారు. శనివారం ఆమె రాజేంద్రపాలెంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మితో కలిసి గిరిజన భవన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు పనులు కాక పోవడంతో మండల కేంద్రంలో ఉండేందుకు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ భవనం పూర్తయితే అలాంటి వారు ఇక్కడే ఉండవచ్చన్నారు. కోవిడ్ మూలంగా రెండేళ్లు పూర్తిగా ఎంపీ లాండ్ నిధులు రాలేదన్నారు. ప్రస్తుతం అవి రావడంతో వాటిని అత్యవసర పనులకు సర్దుబాటు చేస్తున్నామన్నారు. ఎనిమిది సోలార్ లైట్లకు, సీహెచ్‌సీల్లో వసతుల కల్పనకు నిధులు ఇచ్చామని తెలిపారు. కొయ్యూరును కూడా దత్తత తీసుకోవడంతో అక్కడ అభివృద్ధికి నిధులు వెచ్చిస్తామన్నారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజన భవన్‌కు రూ.25 లక్షలు కేటాయించిన ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి రూ.మరో లక్షన్నర వస్తాయన్నారు. తమ తండ్రులు ఎమ్మెల్యేలుగా చేసి మంచి పేరు సంపాదించారన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నామన్నారు.

ఎల్‌పీసీలు పంపిణీ

అంతాడ పంచాయతీ తాటిమానిపాలెంలో రెండు నెలల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఏడు కుటుంబాల ఇళ్ల నిర్మాణాలకు ఎల్‌పీసీలను ఎంపీ,ఎమ్మెల్యే అందజేశారు.దీంతో పాటు ఒకో కుటుంబానికి రూ.57,142 నగదును ఇచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే రూ.25 వేల కలెక్టర్ మంజూరు చేసి బాధితులకు అందజేశారని తెలిపారు. రూ.రెండు లక్షలతో నేనుసైతం చారిటబుల్ ఫౌండర్ కె.శివప్రసాద్ షెడ్లను నిర్మాణం చేయడంపై ఆయనను అభినందించారు.ఈ విషయంలో అంతాడ సర్పంచ్ చంద్రరావు కీలకంగా వ్యవహరించారన్నారు. దీనిలో ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ వారా నూకరాజు, చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, చింతపల్లి ఏఎంసీ చైర్మన్ రాజులమ్మ, ట్రైకార్ డైరెక్టర్ ఎస్. సరస్వతి, వైస్ ఎంపీపీ అంబటి నూకాలు, మండల పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, డౌనూరు ఎంపీటీసీ బి.అప్పారావు, గిరిజన ఉద్యోగుల సంఘం నేతలు ఎన్ పాపారావు, చంద్రు కృష్ణ, ఒ సత్యనారాయణ, దేవుళ్లు, ఫణీంద్రుడు, బీఎస్ఎన్ఎల్ సలహాదారుడు నర్సి కిరణ్, తహసీల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో మేరీరోజ్,జేఈ రామకృష్ణ, ఎంఈవో బోడంనాయుడు, సర్పంచ్ పీటా సింహాచలం పాల్గొన్నారు.

కొయ్యూరు: మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నామని అరకు ఎంపీ మాధవి అన్నారు. ఆమె శనివారం రాజేంద్రపాలెంలో రూ.6.5 లక్షలలో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే భాగ్యలక్ష్మితో కలిసి ఆమె ప్రారంభించారు.

డిప్లమో కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

ఏయూక్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న వివిధ డిప్లమో కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తెలిపారు. ఏడాది కాలవ్యవధి కలిగిన డిప్లమో ప్రోగ్రాం ఇన్ జీఐఎస్ అండ్ రిమోట్ సెండింగ్, ఎగ్జిక్యూటివ్ డిప్లమో ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్, శానిటరీ ఇనస్పెక్టర్ డిప్లమో కోర్సుల్లో ప్రవేశాలు నిర్వహిస్తున్నారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని రిజిస్ట్రార్ సూచించారు. పూర్తి వివరాలకు ఆర్ట్స్ కాశాలలోని సంస్థ కార్యాలయంలో సంప్రదించవచ్చు. 90100 71390, 79812 92239లో మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శేషసాయికి స్వాగతం



విశాఖ: రాష్ట్ర హైకోర్టు యాక్టింగ్ ప్రధాన న్యాయమూర్తి ఎ.వి.శేషసాయి ఒక రోజు పర్యటన నిమిత్తం శనివారం విశాఖ విచ్చేశారు. కలెక్టర్ మల్లికార్జున ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు.

వలంటీర్ల సేవలు ప్రశంసనీయం

ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి



కూనవరం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

కూనవరం: ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలకు అందించడంలో వలంటీర్ల కృషి ప్రశంసనీయమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని కోతులగుట్ట వెలుగు కార్యాలయం వద్ద సర్పంచ్ కారం పార్వతి అధ్యక్షతన శనివారం నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. వలంటీర్లకు పురస్కారాలు అందజేసి సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు వారధులని కొనియాడారు. రానున్న రోజుల్లో వలంటీర్లు మరింత బాధ్యతగా పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. వలంటీర్లు 146 మందికి సేవా మిత్ర, ఐదుగురిని సేవా రత్న పురస్కారాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జావిజయ, ఎస్టీ కమిషన్ సభ్యులు చిచ్చడి మురళి, ఎంపీడీఏ శ్రీనివాసరావు, వెలుగు ఏపీడీ శ్రీనివాస్, ఈవోపీఆర్డీ సురేష్, చినార్కూరు, చూచిరేవుల గూడెం సర్పంచ్‌లు సున్నం అభిరామ్, తెల్లం నిరోషా, కూనవరం ఎంపీటీసీ కొమ్మాని అనంత లక్ష్మి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, మేరుకులం, ఆరెకటిక రాష్ట్ర డైరెక్టర్లు గంగాధర్, వెంకటరామారావు, సొసైటీ అధ్యక్షుడు కొండలరావు, వ్యవసాయ కమిటీ చైర్మన్ ఇంటి పూర్ణానందం పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులే వలంటీర్లు

వీఆర్‌పురం: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వలంటీర్లు వారధుల్లా పనిచేస్తున్నారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. రేఖపల్లిలోని మండల పరిషత్ సమావేశమందిరంలో శనివారం నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సేవా రత్న పురస్కారంతో గొంది ప్రవీణ్,అందెల వెంకటేశ్వరరెడ్డి ,సున్నం లక్ష్మిని ఆమె సత్కరించారు. సేవా మిత్రలను కూడా ఆమె సత్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పోడియం గోపాల్, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ముత్యాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచర్ల గంగులు, సొసైటీ చైర్మెన్ ముత్యాల మురళి, ఎస్టీఎస్సీవిజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, వైస్ ఎంపీపీ ముత్యాల గంగాభవాని, రేఖపల్లి ఎంపీటీసీ సభ్యురాలు బంధం విజలక్ష్మి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

విశాఖ విలవిల



ఎండవేడికి తాళలేక గొడుగులను ఆశ్రయించిన మత్స్యకార మహిళలు

సాక్షి, విశాఖపట్నం: విశాఖ విలవిల్లాడింది. అగ్ని గుండాన్ని తలపించే ఉష్ణతాపంతో అల్లాడిపోయింది. నగరంలో దాదాపు మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా శనివారం ఉష్ణ తీవ్రతను వెదజల్లి రికార్డు సృష్టించింది. అప్పుడెప్పుడో 1995 జూన్ 9న విశాఖ (ఎయిర్‌పోర్టు)లో 45.4 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. ఇప్పటివరకూ ఈ నగర చరిత్రలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత. 28 ఏళ్ల తర్వాత జూన్ నెలలో మళ్లీ అదే స్థాయిలో ఇప్పుడు 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మరోవైపు శనివారం వాల్తేరులో నమోదైన 43.4 డిగ్రీల ఉష్ణోగ్రత కూడా ప్రత్యేకతను చాటుకుంది. ఇది సాధారణం కంటే ఏకంగా 11 డిగ్రీలు అధికం. 1978 మే 9న వాల్తేరులో 42 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత చోటు చేసుకుంది. ఆ తర్వాత రికార్డు స్థాయిలో ఇప్పుడు అంత కుమించి 43.4 డిగ్రీలతో సరికొత్త రికార్డు సృష్టించినట్టు ఐఎండీ సైతం వెల్లడించింది. ఈ మధ్యకాలంలో విశాఖలో ఇంతటి అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డు కాకపోవడం విశేషం..గడిచిన మూడు రోజులుగా వడగాడ్పుల తీవ్రత కొనసాగుతూనే ఉంది. రాష్ట్రంలో విశాఖలో తప్ప మరెక్కడా ఈ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కాకపోవడం మరో విశేషం.

జర్నలిస్టుల ఆరోగ్యానికి ప్రాధాన్యం

- అక్రిడేటెడ్ జర్నలిస్టులకు 56 రకాల వైద్య పరీక్షలు ఉచితం
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని

మహారాణిపేట: సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. జగదాంబ జంక్షన్ సమీపంలోని డాల్ఫిన్ డయాగ్నస్టిక్ సెంటర్‌లో అక్రిడేటెడ్ జర్నలిస్టులకు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, ప్రజా ప్రతినిధులతో కలిసి శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైనా జర్నలిస్టులు విలువల కోసం పనిచేస్తారని, వారి ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని డాల్ఫిన్ డయాగ్నస్టిక్ సెంటర్‌లో రూ.10,000 పైబడి ఖరీదు చేసే 56 రకాల వైద్యపరీక్షలను ఉచితంగా చేస్తున్నట్లు వెల్లడించారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమయ్యే చికిత్సను ఉచితంగా ఉందిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల కోసం మరిన్ని ప్రాంతాల్లో ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామని వెల్లడించారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం తరఫున ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 495 మంది జర్నలిస్టులకు రెండు విడతలుగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసినట్లు చెప్పారు. తెల్లరేషన్ కార్డు కలిగిన జర్నలిస్టులకు వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్‌కు సంబంధించి సీఎస్సార్ నిధులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. 10 రోజుల పాటు వైద్య పరీక్షలు చేస్తామని, అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులంతా శిబిరాన్ని వినియోగించుకోవాలని డాల్ఫిన్ సీఎండీ డాక్టర్ వి.సురేష్ కోరారు. అనంతరం జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, 'వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్'కు సంబంధించి రూ.3,75,000 చెక్కును మంత్రి అందజేశారు. జర్నలిస్టు హెల్త్ కార్డులను అందించారు. వైద్య పరీక్షల కరపత్రాన్ని ఆవిష్కరించారు. మేయర్ గొలగాని హరివెంకట కుమారి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు వి.మణిరామ్, ప్రముఖ రేడియోలజిస్ట్ వి.ప్రసూన, కార్పొరేటర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమం అనంతరం మంత్రి విడదల రజని, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, అధికారులు లిఫ్ట్ ఎక్కారు. కిందకు దిగుతుండగా.. ఓవర్‌లోడ్ కారణంగా మధ్యలోనే ఆగిపోయింది. సిబ్బంది సకాలంలో స్పందించి.. ఎమర్జెన్సీ కీతో లిఫ్ట్ తెరిచారు. దీంతో మంత్రి సురక్షితంగా బయటపడ్డారు. అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి విడదల రజిని, ఎంపీ ఎంవీవీ, మేయర్ హరి వెంకట కుమారి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి, కలెక్టర్ మల్లికార్జున, డాల్ఫిన్ దయాగ్నస్టిక్ సెంటర్ సీఎండీ సురేష్, ఈడీ ప్రసూన

వంతెన, రోడ్డుకు ప్రతిపాదనలు

రాజవొమ్మంగి: మండలంలోని శివారు గ్రామాల్లో వంతెన, రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డేవిడ్‌రాజు చెప్పారు. ఆయన మండలంలోని ముంజవరప్పాడు గ్రామంలో శనివారం పర్యటించి, ఇక్కడ వంతెన నిర్మాణ స్థలాన్ని స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పర్యటనలో ఇటీవల కిం(ద్ర)కాలనీ, ముంజవరప్పాడు గ్రామాల్లోని పర్యటనలో భాగంగా స్థానికులు రోడ్డు, వంతెన సమస్యలను ప్రస్తావించారన్నారు. ఈ నేపథ్యంలో లబ్బర్తి నుంచి ముంజవరప్పాడు మీదుగా కింద్రకాలనీకి రహదారి, చిన్నేరు గెడ్డపై వంతెన నిర్మాణానికి ప్రతిపాదనల కోసం ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆదేశించారన్నారు. ఇందులో భాగంగా చిన్నేరు వాగుపై ఐదు స్తంభాలు, 40 మీటర్లు పొడవు, 5.5 మీటర్ల ఎత్తులో వంతెన నిర్మాణంతో పాటు లబ్బర్తి-కింద్రకాలనీ రహదారి పనులకు రూ.3కోట్లు అంచనా వ్యయాన్ని సిద్ధం చేసి యంత్రాంగానికి నివేదించామన్నారు. నిధులు మంజూరైన వెంటనే ప్రభుత్వ ఆదేశానుసారం పనులు ప్రారంభిస్తామన్నారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, ఏఈ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

లాటరీల పేరుతో టోపీ

- సుమారు రూ.10 లక్షలు వసూలు చేసి పరార్
- మోసపోయిన పలువురు గిరిజనులు

చింతపల్లి : లాటరీల ద్వారా విలువైన వస్తువులు తక్కువ ధరకే లభిస్తాయని అమాయక గిరిజనులను నమ్మించారు. 17 వారాల పాటు నగదు జమ చేస్తే ఖరీదైన వస్తువులు రూ.10 వేలలోపే దక్కుతాయంటూ నమ్మబలికారు. మొదట్లో రూ.వంద, రెండు వందలు కట్టిన గిరిజనులకు కుక్కర్లు, కళాయిలు అందించారు. ఫ్రిజ్‌లు, కలర్ టీవీలు, ద్విచక్ర వాహనాలు, ఎయిర్‌కులర్‌లు, డబల్ కాట్ మంచాలు వంటివి పలకాలంటే ఒకేసారి రూ.ఐదు నుంచి పది వేలు చెల్లించాలని ఆశ చూపించారు. దీంతో మండలంలోని మేడూరు, తురుతుంపాడు, పిసిరిమామిడి, చింతలూరు, పోతురాజు గున్నల తదితర గ్రామాలకు చెందిన సుమారు 180 మంది గిరిజనులు దాదాపు రూ. పది లక్షల వరకు చెల్లించారు. ఒక్కొక్కరూ ఐదు నుంచి రూ.పదివేల వరకు చెల్లించారు. అయితే నెలలు గడుస్తున్నా లాటరీ వ్యక్తుల జాడ కన్పించలేదు. వారిచ్చిన నంబర్‌కు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ అని చెబుతుండడంతో తాము మోసపోయినట్టు గ్రహించి లబోదిబోమన్నారు. బాధితులు జరిగిన మోసాన్ని శనివారం విలేకరులకు తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహ ఎంటర్‌ప్రైజెస్ లక్కీ డ్రా పేరుతో కొందరు వ్యక్తులు ఒక్కో వ్యక్తి రూ.10 నుంచి రూ.650 వరకు 17 వారాల పాటు నగదు చెల్లిస్తే విలువైన వస్తువులు మీ సొంతం అవుతాయంటూ ప్రచారం చేశారని, పలు గ్రామాల్లో సభ్యులను చేర్చుకుని సభ్యత్వ కార్డులు కూడా అందజేశారని తెలిపారు. ఇది నమ్మి పలువురు గిరిజనులు కూలి చేసి సంపాదించిన సొమ్ము చెల్లిస్తే మొదట్లో కొందరికి కొన్ని వస్తువులు ఎర వేసి, తరువాత ఒకేసారి పెద్ద మొత్తంలో చెల్లిస్తే విలువైన వస్తువులు వస్తాయని ఆశ చూపారని, కానీ డబ్బులు చెల్లించాక వారి జాడ లేదని తెలిపారు. జరిగిన మోసంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని పిసిరిమామిడికి చెందిన పాంగి శేఖర్, కోర్ర జీవిత, పాంగి నాగమ్మ తెలిపారు.

ముంపు గ్రామాల సమస్యలు దశలవారీగా పరిష్కారం

వీఆర్‌పురం: పోలవరం ముంపు గ్రామాల సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి తెలిపారు. మండలంలోని 41.15 కాంటూరు పరిధిలోని ముంపు గ్రామాల్లోని నిర్వాసితులకు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాగణంలో ఆమె ఆర్అండ్‌ఆర్ కాలనీ ఇళ్లపట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆర్అండ్ ఆర్ సమస్యలపై దృష్టిసారించడం మూలంగానే పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు పూర్తి న్యాయం జరుగుతుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో తప్పుల తడకగా పోలవరం ఆర్అండ్ఆర్ సర్వే నిర్వహించడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి, తహసీల్దార్ ఎన్.శ్రీధర్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో రత్నకుమారి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పోడియం గోపాల్,వ్యవసాయ సలహామండలి సభ్యుడు ముత్యాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచర్ల గంగులు,సొసైటీ చైర్మెన్ ముత్యాల మురళి, ఎస్టీఎస్సీవిజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, జెడ్పీటీసీ సభ్యుడు వాళ్ల రంగారెడ్డి, వైస్ ఎంపీపీ ముత్యాల గంగాభవాని, రేఖపల్లి ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి పాల్గొన్నారు.



రేఖపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ కాలనీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

ఆరు కిలోల గంజాయి పట్టివేత

సీలేరు : సీలేరు పోలీస్‌స్టేషన్ పరిధి ధారకొండ నుంచి కేరళకు అక్రమంగా తరలిస్తున్న ఆరు కిలోల గంజాయిని పట్టుకుని ఒకరిని అరెస్టు చేశామని ఎస్ఐ రామకృష్ణ శనివారం తెలిపారు. కేరళకు చెందిన మహమ్మద్ బసీర్ అనే వ్యక్తి ధారకొండ నుంచి గంజాయిని పట్టుకుని, సీలేరు రామాలయం జంక్షన్ వద్ద రాగా, అక్కడ పోలీసులు బసీర్‌ను వివరాలను ఆరా తీసి, బ్యాగ్‌ను తనిఖీ చేయగా ఆరు కిలోల గంజాయి బయటపడింది. వెంటనే అతనిని అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.



ఆరు కిలోల గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Affiliated to Dr. YSR UHS, APSAHP Council & Inter Boards
పారా మెడికల్ డైరెక్ట్ అడ్మిషన్లు
DDR COLLEGE
VISAKHAPATNAM
Best Job Guaranteed Bachelor & Diploma Courses
- MPHW/GNM
- DMLT/BSC MLT
- D.ANASTESIA/DIALYSIS
- D.CATHLAB

✓30 Years old campus
✓100% Thery and Practicals
✓Parcticals @ KGH ✓100% Placements
✓Best College in Vizag
8919624744, 9700234566, 7989758868



HOME TUITIONS

■ S.S.Home Tuitions LKG-PG, SSC / CBSE / ICSE, INTER (IIT/ NEET / EAMCET, +1, +2), Dip & B.Tech (All Bran) Want M/F. Ph : 77998 85853, 94904 30125 [V- 4499]



AGRICULTURE LAND FOR SALE

■ 10 ఎకరాలు వ్యవసాయ భూమి అమ్మకంనకు కలదు. కోడూరు గ్రామం, బాడంగి మండలం విజయనగరం. ఫోన్: 93984 79721, 94403 05444 [V- 1941]

BUILDING & CONSTRUCTION

■ మీకున్న స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వబడును సీళ్ళబోర్ నుండి గృహప్రవేశం దాకా సీలింగ్ పుట్టీ అన్నింటితో కలిపి డెవలప్‌మెంట్ కూడా చేయబడును. ఫోన్ : 97055 85003 [V- 5691]

COMMERCIAL SITE FOR LEASE

■ Commercial Site for Long Lease 300 Sq.yds Open Site Beside Highway, At Pradeepnagar, Vizianagaram. Cont : 80966 21148, 99898 11149 [V- 794632]

COMMERCIAL SAPACE FOR SALE

■ For Sale - Commercial Beach View Luxury Hotel Apartment @ Bheemili Beach front - East facing-5 Floors. Cont : 98666 99996 [V- 10615]

FLAT FOR SALE

■ Dlx. Flat for sale, 1110 Sft. 2 BHK E/F, W/F, Nr. Sujathanagar, Very close to BRTS Road, Ready to Occupy. Ph : 98666 66900, 97003 67967 [V- 3681]

■ Highway facing N/F and E/F 3 BHK 1350 Sft. 2 BHK 1025 Sft Flats for sale at Vellanki, Anandapuram with lift, Gen, Car Park. Ph : 99666 71599, 90591 48254 [V- 10307]

■ 3 BHK Flat For Sale, (50L) 1380 Sq.Ft Second floor. Located next to Spencer's Supermarket in Sri Nagar, Gajuwaka, Visakhapatnam. Contact: 9490132964, 9505652946 [HA-2307]

■ 26 లక్షలకే గాజువాక 2BHK ఫ్లాట్ ఫర్ సేల్ @ వై జంక్షన్ E/F, 7 సం॥ Old, 5th Floor కావలసిన వారు సంప్రదించండి. నో బ్రోకర్స్. ఫోన్ : 81213 99496 [V- 2464]

■ 2 BHK Flat, 840 Sft, E/F గ్రూప్ హౌస్, Lift, కార్ పార్కింగ్, 2nd ఫ్లోర్ ఫర్నిచర్‌తో అమ్మకంనకు కలదు. @ 80 అ॥ రోడ్డు, తాటిచెట్లపాలెం. ఫోన్ : 99664 83232 [V- 2941]

■ 3 BHK W/F Flat For Sale. 1425 Sft, Yendada Gated Fully Furnished, Puja Room, A/C Gym, Swimmingpool, Walking Track, Children Park, CC Camara Extra. Include all Sft Rs.5,650/-. Ph : 77320 78736 [V- 794550]

■ 2 BHK Flats For Sale, North Facing, 800 Sft, Bike Parking, No Lift, Madhavadhara, MNR Park. Near Lansum. Ph : 97040 88221 [V- 1933]

■ 3 BHK 3 BA Flats with commercial Viability for sale. opp. West side, Midhilapuri Colony, 300 Mtrs from Jathara Jn. Madhurawada. Ph : 98668 62798 [V- 631]

■ అమ్మతాపురం, సిరిపురం గార్డెన్ లే అవుట్‌లో 3 BHK, 1400 Sft. ఫ్లాట్స్ & సుజాతనగర్‌లో 2 BHK, 1100 Sft ఫ్లాట్స్ అమ్మమునకు కలవు. రెడీ టు ఆక్యుపై. ఫోన్ : 62811 59714, 89855 07567 [V- 6620]

■ 1750 sft Ready to Occupy P.M. Palem 1st bus stop. 1125 & 1065 sft lost bust stop. 9440129192, 9615566666. [C-785783]

■ Ready to move 2bhk 1050sft E/W face flats for sale in vmrda layout & pollutions free zone, rera approved at ragarapuvalasa. 9866746418 [G-7094]

HOUSE FOR SALE

■ పెందుర్తి, జుత్తాడలో 150 చ॥గ॥ ఇండివిడ్యువల్ G+1 2BHK N/F, S/F 30' రోడ్ హైవేకి 200 మీ. దూరం మరియు 6 లైన్స్‌కి 1/2 దూరంలో అమ్మకం. ఫోన్ : 99493 47651, 85229 04114 [V- 776944]

■ 33 చ॥గ॥ గ్రౌండ్ ఫ్లోర్ నందు గల ఇల్లు అమ్మకానికి కలదు. అడ్రస్ : 46-9-1, కుప్పిలి వారి వీధి, దొండపర్తి, ఎరుకుమాంబ గుడి ఎదురుగా. ఫోన్ : 88970 19934, 73370 04735, 81795 57465 [V- 794565]

■ దువ్వాడ రైల్వే స్టేషన్ సమీపంలో ఇండిపెండెంట్ హౌస్ (100, 150 గజాల్లో, కార్ పార్కింగ్‌తో 2 BHK కట్టి ఇవ్వబడును). బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 83677 76479, 99480 51578 [V- 10646]

INDUSTRIAL SITE FOR SALE

■ One Acre Site 120 HP Power with 2200 Sft. Shed at Pendurthi, Indutstiral Estate, Gurrampalem. Ph : 81210 03929 [V- 2465]

LAND FOR SALE

■ 10 ఎకరాలు చుక్కపేట, గుర్ల VZM హైవేకి 300 మీటర్లు లే అవుట్స్‌కి అనువైన భూమి 1CR Per Acre / ఎకరం కోటి రూపాయలు. ఫోన్ : 91103 20789 [V-6554]

■ భీమిలి దొరతోట రోడ్డులో 1 Acr, ఆనందపురం హైవేలో 2 Acr, VZM కలెక్టర్ ఆఫీసు దగ్గర 2 Acr, గిడిజాల దగ్గర 1 Acr, సింహాచలం రోడ్డులో 20 సెంట్లు, దబ్బందలో 7 Acr. ఫోన్ : 70138 69898 [V-1904]

■ శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం S.M.పురం, IIIT Back side హైవేకి 5 కి.మీ. దూరంలో 18 ఎకరాల 36 సెంట్లు (రెడ్ సాయిల్) అమ్మకమునకు కలదు. Cont: 9963398835, 8317604853.(రాజేష్). [C-785852]

PLOT FOR SALE

■ 240 Sq.Yards, VUDA Approved 1 km From Atchutapuram Junction, 40" Road, Ready to Construction. SSR Raghu Ram Avune. Ph : 94945 22227 [V-794465]

■ Pendurthi Janachaitanya Layout, Near Railway Station. 30x60=200 Sq.yds. East, 30x59=195 Sqyds. West. Ph : 94401 08869 [V- 6157]

■ దీపా టౌన్‌షిప్ వారి VMRDA + RERA Plots : 40' రోడ్స్, డ్రైనేజ్, టీ గార్డ్స్, కాంపౌండ్ వాల్ Etc సదుపాయాలతో కలెక్టరేట్‌కు 2 1/2 కి.మీ., JNTU జంక్షన్ + సీతం కాలేజ్ నుండి 1 కి.మీ., కొండ కరకాం గ్రామం ఆనుకొని రెసిడెన్షియల్ ఏరియా తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. ఫోన్ : 79931 94136, 81794 20528 [V- 1615]

■ దాకమర్రి రఘు ఇంజినీరింగ్ కాలేజీ ఎదురుగా 3 కి.మీ. దూరంలో, కోరాడ, గెద్దపేట నందు ఊరికి అనుకొని శుభగృహ వెంచర్ నందు 275 చదరపు గజాలు, నార్త్, వెస్ట్ కార్నర్ స్థలం అమ్మకమునకు కలదు. ఫోన్ : 83286 05065, 88859 18909 [V-1922]

■ 627 Sq.yds 3 Road Corner @ Kapuluppada, 378 Sq.yds, S/W Corner @ Bheemili & 167 Sq.yds. 2 Plots, E/F @ R.Tallavalasa for sale. Ph : 97159 71579 [V- 3009]

■ విజయనగరం అయినాడ జం॥ 5th పెట్రోలియమ్ ఎదురుగా VMRDA అప్రూవ్ గెటెడ్ కమ్యూనిటీ 200, 600 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ ఇంటి స్థలాలు అమ్మకానికి కలవు. ఫోన్ : 94625 55999 [V- 2696]

■ NH-16 ఆనందపురం - పెందుర్తి 6 లైన్స్ హైవేకు ఆనుకొని శొంఠ్యాం దగ్గరలో 250 గజాలు & 100 గజాలు రెండు బిట్లు అమ్మకంనకు కలవు. సంప్ర : 78937 65837 [V- 776945]

■ నర్సీపట్నం దగ్గరలో శ్రీ గంధం మొక్కలు భూమి 200 గజాలు 5 లక్షలు మరియు అమ్మతాపురం మెయిన్‌రోడ్‌లో వుడా ప్లాట్లు తక్కువ ధరకు అమ్మకానికి కలవు. ఫోన్ : 98857 88083 [V- 1903]

■ వుడా ఇళ్ల స్థలం ఆనందపురంకి అతి చేరువలో గొట్టిపల్లి దగ్గర 100 గ॥ నుండి 500 గ॥ల వరకు అందుబాటు ధరల్లో అమ్మకానికి కలవు. ఫోన్ : 62810 53686 [V- 1887]

SITE FOR SALE
1250 చ॥గ॥ స్థలం
అగనంపూడి - స్టీల్ ప్లాంట్ రోడ్డు వేపచెట్టు జంక్షన్ దగ్గర స్థలం అమ్మకానికి కలదు.
Ph : 93555 79999

■ మధురవాడలో 3000 గజాలు మరియు Airport Bhogapuram వరకు అర ఎకరము నుంచి 100ac వరకు NH16 ఆనుకొని కమర్షియల్ లే అవుట్ పర్పస్ ల్యాండ్స్ కలవు. కొన్న, అమ్మిన సంప్రదించండి. శిరుగుడి వాసు 9866029694. [S-1154300]

■ 300 sq. yards VUDA Approved Plot Near RTC Colony Madhurawada Contact Ph. 9948141624 . [WB-10856]

RENT

■ 2200 sq.ft, E/F, 3BHK, Spacious Apartments in LB Colony for rent. Perfect vasthu. Bank Employees only. Nr"ushodhaya jn", VSP 9701672950. [C-785771]

TO - LET

■ Individual House For Rent Near VUDA Apartments, Seethammadhara - 530022. Available For Domestic and Commercial Purpose also Contact : 88851 45553 [V-794564]

■ 3BHK Flat with Complete wood work in Green City Towers Gated Community (B-203) Vadlapudi for Rent @ 15,000/-. Ph : 98481 87087 [V- 17733]

■ 2 BHK, 2 Bath Ground Floor in Independent House, Very Good Locality, HB Colony for Rent. For Brahmins Only. Ph : 98181 58258 [V- 778136]

■ Shop 24x7, 1st Floor Rent Rs.8,000/- Per Month Beside New Bus Stop Main Rd Facing @ Aganampudi. Ph : 98488 98059, 99595 80085 [V-2939]

■ 3BHK 2200Sft 2nd Floor prince apartment road 1B dasapalla hills car parking lift available. 9182110236, 9885909059 [G-7115]

■ 3BHK Flat 2nd Floor 3150Sft Opp Radisson Blu resort dfc side road two car parking lift available. 9885909059, 8182110236 [G-7114]



GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10536]

BUSINESS OFFER

■ సుజాతనగర్‌లో 400 గజాలు షెడ్ కలిగి క్యాటరింగ్, హోమ్ ఫుడ్స్‌కు అనువైన సామగ్రి అమ్మకంతో పాటు షెడ్ లీజుకు ఇవ్వబడును. ఫోన్ : 93932 02060, 80190 01155 [V- 958]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్:9310515624, 8800496710. [DA-37247]


OLD AGE HOME

■ వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరపీ మరియు మీ ఇంటివద్దకే సేవలు. మురళీనగర్. సెల్: 96404 28395 [V- 794546]

■ Elder Home గాజువాక & అప్పుఘర్‌పాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్ సర్వీస్ కలదు. ఫోన్: 87904 49799, 90103 92178 [V- 794651]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో జరుగుపారుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్: 93931 55552, 96765 57552 [V-1934]



■ Wanted Teachers for VI-X (All Subjects) & LKG-V (Eng, EVS, Computer with English Fluency). Tutors (2pm - 7pm). LITTLE GARDEN SCHOOL, Townkotha Road. Ph : 98486 97336 [V- 6153]

■ Jr. Accountant M/F, MS Office, Tally, 2-3 years experience. Ph : 79976 51111 [V- 6553]

■ Manager for Readymade showroom Araku Vally 3-5 years experience in popular men's readymade showroom. Free Room and good Salary. Ph : 63011 59160 [V- 6552]

■ యూరోప్‌లో అందరికి జాబ్స్ అన్ని రకాల పనులు ఉద్యోగాలు కలవు. ఆడ మరియు మగవారికి, వయస్సు 20-50, 10thపాస్/ఫెయిల్, అడ్వాన్స్ కట్టక్కర్లేదు. అగ్రిమెంట్ ఇవ్వబడును. మీరు యూరోప్‌లో పని చెయ్యాలనుకుంటే సంప్ర: 99854 32222 [G-6933]

■ వైజాగ్ లో రాబోయే Royal King Company కొరకు ఇంటర్ to PG చేసిన లేడీస్ స్టాఫ్ కావలెను. ఫోన్ : 7032494923, 7032786344. [HA-11236]

■ డాక్టర్ గైనకాలజీ DGO/MS/MD, అర్హత కలిగిన లేడీ డాక్టర్ నిజామాబాద్ కేంద్ర ఆసుపత్రిలో పనిచేయుటకు కావలెను. సంప్ర: డా॥ మోహన్ ఫోన్ : 9676406544. [HA-11210]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

■ అవకాశం 9 మందికి మాత్రమే మా సంస్థ నందు మేనేజ్‌మెంట్‌కి M/F కావలెను. అ: 10th-డిగ్రీ, వ: 18-30సం॥, టైమింగ్స్: 9.30am-6.30pm, ఉచిత భోజనం. 9032953500 [G-233]

■ Hindi & Social Teacher to Teach Classes from VI to Xth Std. Ct. Tin-Tots High School, Dwarakanagar. Ph : 92474 33347, 94401 56628 [V- 4378]

■ Wanted School Staff : (1) Primary (1st to 3rd) Mother Teachers (EM) B.Ed, D.Ed, Preferred. (2) Academic Supervisors (F) any Degree, Good English, Maths. (3) Works Supervisors (M/F) to Check staff. Wonworld School, Lawsonsbay Colony, Pedawaltair, VSP. Ph : 93920 01001 / 98078 23456 [V- 6539]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు రిసెప్షనిస్టు (Female), హౌస్ కీపింగ్ (Female), బెల్ బాయ్స్ (Male) కావలెను. సంప్రదించండి : 92462 34599 [V- 2463]

■ Wanted Sales Executives, 2 Wheeler must for a Construction Company & Outside Counter Staff (M/F). Ph : 99859 77407 / 98483 75219 [V- 3010]

■ Wanted Lady Teachers young dynamic & with spoken English to teach English (Lower classes) & Social (Higher Class). Ph : 94934 28521, 94901 32005 [V- 794633]

■ ప్రముఖ బ్యూటీ సెలూన్ నందు పనిచేయుటకు 30 సం॥లోపు గల Female హెల్పర్స్ కావలెను. Qlf : Inter, జీతం : 18,000/-. Vizag Local only. అనుభవం అవసరం లేదు. ఫోన్ : 93900 11989 [V- 794634]

■ Higher Classes : Maths, Physical Sciences, Telugu. Lower Classes : All Subjects. Springdalls School, New Gajuwaka. Ph : 98481 99867 [V- 794616]

■ అతి సులువుగా ఫలితాలు పొందుతూ ప్రతి నెలా లక్షకు పైగా సంపాదించుకోగల టెలికాలింగ్ నందు ఫ్రీ/పు, పార్ట్/ ఫుల్ టైం వర్క్ చేయుటకు వెంటనే కావలెను. సంప్ర : 79959 78849 [V- 794549]

■ Required Duty Doctors for Clinic at Anadhapuram. Min Qualifications :- MBBS, Min exp :- 1 year in Emergency or General Practice. Min salary: 35k (added salary on each exp years). Timings : Mng 9.30- 01 pm, Evng : 06- 09pm. Contact: Prop. 9912411123 [V- 776923]

■ సుజాతనగర్‌లో Club 10 Chicken రెస్టారెంట్ నందు వర్క్ చేయుటకు కుకింగ్ హెల్పర్స్ (బాయ్స్) & వెయిటర్స్, క్లీనింగ్ (లేడీస్) కావలెను. సంప్ర : 63005 48438 [V-794618]

■ Wanted Teachers LKG to 5th All Subjects, 6th to 10th maths, Science, Hindi, English. Bhavisya E.M. School, Opp. Chandu Sweets, Poorna Market. Ph : 90006 58421 [V- 794615]

■ ప్రముఖ TV Channel నందు జిల్లాల వారిగా పనిచేయుటకు Marketing Executives, Reporters, Editiors, Anchors & Writers కావలెను. ఫోన్ : 87904 71707, 0891-3527197 [V- 794467]

■ గవర్నమెంట్, ప్రైవేట్ జాబ్ ఎంప్లాయిస్ & గృహిణిలకు నెలకు లక్ష రూపాయలు పార్ట్‌టైం వర్క్‌తో సంపాదించేందుకు మంచి వ్యాపార అవకాశం. సంప్ర : 94932 44471, 93969 72239 [V- 1825]

■ స్కూల్ నందు పనిచేయుటకు ఆయా కావలెను. ఆడ మనిషి వయస్సు 45 సం॥ల లోపు ఉండవలెను. N.T స్కూల్, అక్కయ్యపాలెం, 80 ఫీట్ రోడ్డు. విశాఖ-16. ఫోన్ : 93987 09459 [V- 3684]

■ భూమాత గ్రూప్ ఆదర్శనగర్ బ్రాంచ్‌లో మార్కెటింగ్ చేయుటకు అనుభవంగల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ టీమ్ లీడర్లు, టెలికాలర్లు కావలెను. సాలరీ + కమీషన్ ఇవ్వబడును. ఫోన్ : 70328 71499 [V- 6616]

■ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేయుటకు 35k(P.M) సంపాదించుకునే అవకాశం. 040-41892546 [G-6958]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:16K-18K. ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్ : 9640258899 [HA-250]

■ ప్రముఖ సంస్థ తరపున నేవల్ డాక్ యార్డ్‌లో పనిచేయుటకు ఫైర్ సెంట్రిస్ కావలెను. అర్హత: 10th + ఫైర్ & సేఫ్టీ కోర్స్/ ITI వేతనం: 15k, మొబైల్: 9030508946, 9885508649 [WB-10582]

■ పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు క్రీమ్ సిటీ నందు పనిచేయడానికి యువకులు కావలెను. జీతం+ఉచిత భోజనం+ టిఫిన్+ రూం వసతి కలదు. ఫోన్ : 9490165188, 7569852204 [H-780869]

■ ప్రముఖ MNC కంపెనీ (లంకెపాలెం, పరవాడ) లో పనిచేయుటకు హౌస్ కీపింగ్ వర్కర్స్, సర్వీస్ బాయ్స్, Cooks కావలెను. భోజనం+వసతి కలదు. ఫోన్ 9866355113 [HA-11222]

■ షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, భార్యాభర్తలు, డ్రైవర్స్,సాయి మందిరములో పూజారి కావలెను. ఫోన్ : 9391036931, 9246585901. [HA-11235]

■ IRP Infra Tech. కంపెనీ నందు అరకు మండలంలో పనిచేయుటకు 2-12 సం॥లు అనుభవం గల Civil Engineers కావలెను. మరియు Telecom రంగంలో అనుభవం గల Civil Engineers కావలెను. సంప్రదించండి. ✆ 82973 13300. [OA-903]

■ చెన్నై అసురన్ సోపు, డిటర్జెంట్ పౌడర్ అన్ని రకాల లిక్విడ్లను ఏ.పి.& తెలంగాణ వ్యాప్తంగా విక్రయించడానికి ఏరియాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 73965 77077. [T-149]

■ AP, TS న్యూస్ చానల్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్లు, విలేకర్లు, లేడీ టెలికాలర్స్ కావలెను. అనుభవం బట్టి మంచి జీతం. సంప్ర॥ 9966223396 [G-788969]

■ విశాఖపట్నంలో SBS మాడ్యులర్ కిచెన్, కబోర్డ్స్ నందు వర్క్ చేయుటకు 2 వీలర్ కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9398820227, 9949445899 [G-210]

■ వైజాగ్‌లో గల ప్రముఖ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవంగల వెయిటర్లు, క్లీనర్లు, కుక్స్, లేడీ రిసెప్షనిస్టు కావలెను. ఆకర్షణీయమైన జీతం, వసతి కలదు. సంప్ర॥ 9948526780, 8074549512 [G-811]

FACULTY TEACHERS

■ English Teachers' Training to Get Trained, Certified & Get Highly Paid Jobs in Top 500 Edu. Inst. Contact : 9248481331 [HA-14667]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.